క్లుప్తంగా

నేడు వైద్య శిబిరం

తుక్కుగూడ: ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా తుక్కుగూడ బస్టాండ్‌లో ఆదివారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యాదీశ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కంటి శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ శిబిరానికి బీజేపీ ఎంపీలు డాక్టర్ లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు పార్టీ అగ్ర నాయకులు హాజరవుతారన్నారు. మున్సిపాలిటీ సమీప ప్రాంతాల ప్రజలు ఈ శిబిరమును ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పార్కుల చుట్టూ కంచె వేయాలని వినతి



వినతి పత్రం ఇస్తున్న రామకృష్ణారెడ్డి

బడంగ్‌పేట్: పార్కుల చుట్టూ కంచె వేసి ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని శనివారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్లో బీజేవైఎం కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధి, 30వ డివిజన్‌లోని ఎంసీఆర్ కాలనీలో లే అవుట్‌లో మూడు చోట్ల పార్కుల కోసం కేటాయించిన స్థలాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ స్థలాలు కబ్జాలకు గురికాకుండా ఉండాలంటే కంచె వేయాలని కోరారు. ఈ విషయంలో అధికారులు స్పందించి వెంటనే పార్కుల స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్ వేయాలని అధికారులను ఆయన కోరారు.

నియామకం

బడంగ్‌పేట్: గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ సభ్యుడిగా బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి నియమితులయ్యారు. చాలా సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గోవర్ధన్‌రెడ్డిని ఆధిష్ఠానం గుర్తించి సభ్యులుగా ఎంపిక చేయడంపై స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కమిటీ సభ్యుడిగా నియమించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ఇతర పార్టీ పెద్దలకు గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విజిలెన్స్ కమిషనర్‌కు శుభాకాంక్షలు



గోపాల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సంఘం నాయకులు

హుడాకాంప్లెక్స్: రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా నియమితులైన విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎం.జీ.గోపాల్‌ను శనివారం బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు మంగపతిరావు, వక్కలంక శ్రీనివాసరావు, దడిగం సుధాకర శర్మ, ప్రమోద్ కొటారు, సీతారామయ్య, చిరువోలు మురళీ, ధర్మతేజ, సాయిశర్మ ఉన్నారు.

జ్ఞాన జాతరను విజయవంతం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కందుకూరు: అక్టోబర్ 14న కందుకూరులో నిర్వహించనున్న అంబేడ్కర్, జగ్జీవన్‌రావు జ్ఞాన జాతరను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందపెద్ద నర్సింహ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్ఞాన జాతరకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 14న ఉదయం 11 గంటలకు టంకరి రాంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న జాతరకు పెద్దఎత్తున అంబేడ్కర్, జగ్జీవన్‌రావు అభిమానులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పెద్దరామయ్య, నాయకులు కొమ్మగళ్ల నర్సింహ, బుడ్డోని నర్సింహ, అందుగుల కృష్ణయ్య, చేరిగ రాములు, బైండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

- మేయర్ చిగురింత పారిజాత



బడంగ్‌పేట్: స్వచ్ఛతపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న మేయర్, అధికారులు

బడంగ్‌పేట్: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని మేయర్ చిగురింత పారిజాత ప్రజలకు సూచించారు. శనివారం స్వచ్ఛతా హీ సేవ–2024 కార్యక్రమాన్ని బాలాపూర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బాలాపూర్‌లో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రసిద్ధి చెందిన చారిత్రక బట్టేల్‌గుట్టపై ఉన్న పార్కును శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మేయర్ పారిజాత మాట్లాడుతూ.. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయొద్దని, ఇంటి ముందుకు వస్తున్న చెత్త ట్రాలీల్లో మాత్రమే వేయాలన్నారు. పరిశుభ్రతతోనే రోగాలు దూరమవుతాయన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రఘు, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులు భాగస్వాములు కావాలి

తుక్కుగూడ: పరిసరాల పరిశుభ్రతలో విద్యార్థులు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ సూచించారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



తుక్కుగూడలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు



సభ్యత్వ నమోదు చేపడుతున్న నాయకులు

దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

బడంగ్‌పేట్: దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ సభ్యత్వ నమోదు కమిటీ కన్వీనర్, మాజీ సర్పంచ్ నడికుడి యాదగిరి అన్నారు. శనివారం బడంగ్‌పేటలో గ్రామ శాఖల సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమాన్ని యాదగిరి ముఖ్యులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం, ధర్మం కోసం పార్టీ పనిచేస్తోందన్నారు. పార్టీలో భాగస్వాములై వికసిత్ భారత్ లక్ష్య సాధనకు మనమందరం కృషి చేద్దామన్నారు. ప్రజలు బీజేపీ వైపు ఉన్నారని గుర్తుచేశారు. గ్రామ పార్టీ సభ్యత్వ నమోదు కన్వీనర్‌గా చిత్రం శ్రీను, కో–కన్వీనర్‌లుగా కుంటి భాస్కర్, రాహుల్‌ను నియమించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేటర్ అనితప్రభాకర్, నాయకులు నర్సింహారెడ్డి, బల్దె రాజు, నారాయణరావు, తీగల సురేందర్‌రెడ్డి, మోర లోకం, మహేందర్ ముదిరాజ్, సామ సుధాకర్‌రెడ్డి, జగన్, లాలా సందీప్, బాంగారు సురేశ్, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులతో ఎంపీడీఓ సరిత, ఎంఈఓ మనోహర్ తదితరులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కందుకూరు: అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైదని ఎంపీడీవో సరిత, ఎంఈఓ మనోహర్ కొనియాడారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని ఉత్తమ ఉపాధ్యాయులను 30 మందిని ఎంపిక చేసి శనివారం మండల పరిషత్ సమావేశం హాల్లో ఘనంగా సన్మానించి పురస్కారాలు అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎం.వెంకటేశం, బీపీఎస్ ప్రసన్నదేవి, కె.మంజులతారెడ్డి, జి.శ్రీనివాసులు, వి.గాయత్రి, జి.శ్రీలత, పి.పుష్పలత, ఎండీ సల్మాన్, కె.గోవర్ధన్, జె.నవ్యశ్రీ, ఈ.శ్రీరామ్, ఎల్.శేఖర్, ఎస్.అనూరాధ, బి.శేఖర్, సీహెచ్ సత్యనారాయణ, సాయి విజయలక్ష్మి, కె.బాలేశ్వర్, పి.ఎల్లయ్య, డి.సుజాతబాయి, కె.నర్సింహా, ఎ.తిరుమలాదేవి, కె.వరలక్ష్మి, రోషన్, ఎస్.గ్రేస్‌వనజాకుమారి, ఏవీ శ్రీధర్‌రావు, సి.వసంత, పైడినాయడు, ప్రభాకర్, రాధిక, సరిత, రంగనాథ్, ప్రైవేట్ ఉపాధ్యాయులు ఎం.సంపత్‌రెడ్డి, జి.గణేష్, టి.రాజు, సీహెచ్ అంజయ్యను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్, మండల కార్యదర్శి బుగ్గ రాములు, ఎస్టీయూ సంఘం కార్యదర్శి వెంకటేశం, ట్రస్మా అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, సెక్రటరి రఘురాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అభివృద్ధే లక్ష్యం



తలకొండపల్లి: దరఖాస్తులు స్వీకరిస్తున్న వీఎల్‌ఈలు తదితరులు

- మాజీ సర్పంచ్ బక్కి కుమార్

తలకొండపల్లి: పీఎం విశ్వకర్మ కౌసల్య యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకొని పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే లక్ష్యమని మాజీ సర్పంచ్ బక్కి కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చంద్రధనలో పీఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా బక్కి కుమార్ మాట్లాడారు. హస్త కళాకారులతో పాటు, చేతి వృత్తిదారులకు ప్రోత్సాహానిచ్చేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సులభతర రుణాలు, నైపుణ్య శిక్షణ, ఆధునిక యంత్ర పరికరాలు అందజేయడమే కాకా, డిజిటల్ లావాదేవీల కోసం ప్రోత్సాహకాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 18 ట్రేడ్‌లలో నిమగ్నమైన చేతివృత్తుల వారు, కళాకారులు స్వయంగా పని చేసుకుంటూ ఆర్థికంగా లబ్ధి పొందుతారన్నారు. దీనికోసం రూ.3 లక్షల వరకు రుణం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌సీ (కామన్ సర్వీస్ సెంటర్) వీఎల్‌ఈ (విలేజ్ లెవల్ ఎంటర్ ప్రీన్యూయర్) పవన్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు అమలు చేయాలని వినతి



కలెక్టర్ శశాంకకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్పీఆర్డీ నేతలు

ఇబ్రహీంపట్నం: ఎంఎస్ఎంఈ 2024 పాలసీలో వికలాంగులకు రిజర్వేషన్లు అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నేతలు కలెక్టర్ శశాంకకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భుజంగరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు, కోశాధికారి శ్రీనివాస్‌లు మాట్లాడారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు–2024 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీని తీసుకొచ్చి రూ. 4వేల కోట్ల నిధులు కేటాయిస్తుందని,వికలాంగులను విస్మరించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం బాధాకరమన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్ట ప్రకారం తమకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలో తమకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు

- బాలాపూర్ చౌరస్తాను పరిశీలించిన ఎమ్మెల్యే సబితారెడ్డి



బాలాపూర్ చౌరస్తా వద్ద అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

మీర్‌పేట: బాలాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నూతన సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం ట్రాఫిక్ పోలీస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బాలాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యను పరిశీలించారు. ఈ చౌరస్తాలో ట్రాఫిక్ ప్రధాన సమస్యగా మారిందని, దీంతో నిత్యం అవస్థలు పడుతున్నామని ప్రజలు తన దృష్టికి తెచ్చారని, త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాలాపూర్ చౌరస్తాలో అభివృద్ధి పనులు చేపట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులను నిలిపివేసి అభివృద్ధిని అడ్డుకుంటోందని ఆరోపించారు. రానున్న రోజుల్లో ట్రాఫిక్ రహిత చౌరస్తాగా మార్చడంతో పాటు జంక్షన్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. అదే విధంగా ఇక్కడున్న వీధి వ్యాపారస్తులను త్వరలోనే మంత్రాల చెరువు వద్ద నిర్మించిన వ్యాపార సముదాయాల్లోకి తరలిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, వనస్థలిపురం ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, ఎస్ఐ సుధాకర్, కమిషనర్ చంద్రశేఖర్, డీఈ వెంకన్న, ఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, నాయకులు దీప్‌లాల్ చౌహాన్ పాల్గొన్నారు.

ఫార్మాసిటీ రద్దుకు పోస్టుకార్డు ఉద్యమం



కుర్మిద్ద తపాలా కార్యాలయంలో అధికారికి పోస్టుకార్డులను అందజేస్తున్న రైతులు

యాచారం: ఫార్మాసిటీని రద్దు చేయాలని కోరుతూ తాడిపర్తి, నానక్‌నగర్, కుర్మిద్ద, నక్కర్తమేడిపల్లి గ్రామాల రైతులు పోస్టు కార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వారం రోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డికి ఫార్మాసిటీని రద్దు చేయాలని పోస్టు కార్డులు పంపామన్నారు. శనివారం యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, కేంద్రంలోని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి పోస్టుకార్డు ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశామని చెప్పారు. ఫార్మాసిటీని రద్దు చేయాలని, ఈ విషయంలో తెలంగాణ సీఎంకి వెంటనే ఆదేశాలు జారీ చేయాలని పోస్టుకార్డులో రైతులు విజ్ఞప్తి చేశారు.

కొండా లక్ష్మణ్ ఆశయ సాధనకు కృషి



ఆమనగల్లు: కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పద్మశాలిసంఘం నాయకులు

ఆమనగల్లు: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శనివారం పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పద్మశాలిసంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పదవిత్యాగం చేసి ఉద్యమించిన మహా నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలిసంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి రవి, చేనేత సంఘం మాజీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, శివలింగం, వెంకటేశ్, అప్పం శ్రీను, ఎంగలి రమేశ్, ఈశ్వరయ్య, శ్రీను, వాసు, గంజి శ్రీను, ఎంగలి ప్రసాద్, మసున అప్పి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలని వినతి

తలకొండపల్లి: మండల పరిధిలోని మాదాయిపల్లి నుంచి మహబూబ్‌నగర్ జిల్లాలోని జగ్‌బోయినపల్లి వరకు బీటీ వేయాలని మాదాయిపల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో మాట్లాడా రు. వర్షా కాలంలో ఈ ప్రాంతం నుంచి వెళ్లాలంటే నరకాన్ని తలపిస్తోందని, కురిసిన వర్షానికి మట్టి కొట్టుకపోయి రోడ్డంతా గుంతలమయంగా మారుతోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. గుంతల్లో నీరు చేరి రోడ్డంతా బురదమయమై రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ఎమ్మెల్యేకు విన్నవించారు. బురదమయమైన రోడ్డు నుంచి పాఠశాలలకు వెళ్లాలంటే విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఎదురెదురు వాహనాలు వచ్చినప్పుడు పోయే దారి లేక ఒక్కోసారి వాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ సత్యనారాయణ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడా పోటీలు ప్రారంభం

కడ్తాల్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్రీడాకారుల ఎంపిక పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంతో పాటు క్రీడల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తుందన్నారు. గ్రామీణ క్రీడాకారులు రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, ఉన్నత చదువులు చదివేందుకు ప్రత్యేక కోటా ఉంటుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణిస్తే ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 400 మంది విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతిమణి కసిరెడ్డి మాధవి, ఎంఈఓ బాసునాయక్, జోనల్ కార్యదర్శి భీముడు, నోడల్ అధికారి జంగయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, జహంగీర్‌అలీ, చేగూరి వెంకటేశ్, శేఖర్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, ఇమ్రాన్ జీహెచ్ఎం శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



క్రీడాపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి